
# కథావేదిక

**మంచి కథల్ని మళ్లీ మళ్లీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

ఆఫీసు అయిన తరువాత బయటకు వస్తుంటే బాస్ ఆయన క్యాబిన్‌లోంచి బయటకు వచ్చి "ఏంటి ఈరోజు చాలా స్మార్ట్‌గా కనిపిస్తున్నారు?" అన్నారు. నేను వెంటనే ఆయన రూమ్‌కు ఎదురుగా వున్న నిలువుటద్దంలో నా ప్రతిబింబం చూసుకున్నాను. పెరిగిన గెడ్డం, నలిగిన బట్టలు, ఆయన నానుంచి ఏదో ఆశిస్తున్నారు. అందుకే ఈ వాణిజ్య ప్రకటన అనుకుంటాను.

"సార్! ఆజ్ఞాపించండి" అన్నాను నవ్వుతూ.


"మన అకౌంటెంట్ ముఖర్జీగారు లీవులో కలకత్తా వెళ్లి ఈరోజే వచ్చారుట. ప్రయాణ బడలికలో ఆఫీసుకు రాలేమన్నారు. రేపు మన బడ్జెట్ ఫైలు హెడ్ ఆఫీసుకు పంపాలి. మీరు ఈ ఫైళ్లు ఆయన ఇంట్లో అందజేస్తే రాత్రికి ఆయన నోట్ తయారుచేసి రేపు ఆఫీసుకు పట్టుకువస్తారు. ఆయన ఇల్లు మీ ఇంటికి వెళ్లే దారిలోనే వుంది. కనుక మీరే మీకేమీ ఇబ్బంది లేదు" అన్నాడు బాస్ ఆ ఫైళ్ల సంచీ నాకందిస్తూ. నేను చిరునవ్వుతో వాటిని అందుకుని మెట్లు దిగాను. ఆ సంచీని స్కూటర్‌కి తగిలించి వేగంగా ముందుకు కదిలాను. పావుగంటలో ముఖర్జీ ఉండే గగన్ విహార్ అపార్ట్‌మెంట్‌కు చేరుకున్నాను. "సార్! లిఫ్ట్ పని చేయదు. రిపేరులో ఉంది" అని వాచ్‌మెన్ చెప్పిన మాటలతో గుండెల్లో రాయి పడినట్లయింది. ఫైళ్లు మోసుకుంటూ ఐదోఫ్లోర్‌లోవున్న ముఖర్జీని కలవాలంటే కష్టమే. అయినా తప్పదు బాస్ ఆజ్ఞ శిరసావహించాలి అనుకుంటూ ఐదో ఫ్లోర్ చేరుకునేసరికి తాతలు దిగొచ్చారు. ముఖర్జీగారి ఫ్లాటు చేరుకునేసరికి అంతకుముందు గుండెల్లో పడిన రాయి బద్దలయినట్లనిపించింది. ఆయన ఇంటి తలుపుకు పెద్ద తాళం కప్ప వేలాడుతోంది. మెట్లు దిగి ఐదు ఫ్లోర్లు దాటుకుంటూ కిందకు వెళ్లాలంటే ఈసారి మా తాత ముత్తాతలు దిగివస్తారనిపించింది.



అంతలో "నమస్తే సార్" అనే పిలుపు వినిపించి తలెత్తాను.


ముఖర్జీ ఫ్లాటు ఎదురుగావున్న ఫ్లాట్‌లోంచి బైటకు వస్తున్న పార్థసారధి కనిపించాడు. ఆయనదీ మా ఆఫీసే. కానీ వేరే డిపార్ట్‌మెంట్.

'ఇతగాడికి ఫైళ్లు అప్పచెబితే ముఖర్జీకి అందజేస్తాడు' అనుకుంటూ ఆయన ఇంటివైపు కదిలాను. అలా నడుస్తుంటే కించిత్ భయం కలిగింది. కారణం పార్థసారధి గురించి ఆఫీసులో రకరకాల కథనాలు ఉన్నాయి. ఆయన గురించి ఒక జోకు ప్రచారంలో వుంది. ఆయనకు ఒకసారి మోకాలుకు దెబ్బ తగిలిందిట. పాపం మెదడు చిట్లిపోయి వుంటుంది అని అందరూ సానుభూతి ప్రకటించారు. పైగా ఆయన మనం మాట్లాడే మాటలకు వేరే అర్థాలు తీసుకుంటాడని అతని పేరు ముందు 'అ' చేర్చి పిలుస్తారు. అందుకే ఆయనతో ముక్తసరిగా మాట్లాడి పని ముగించుదామనే ఉద్దేశ్యంతోపాటు ఐదు అంతస్థులు ఎక్కడంవలన వచ్చిన ఆయాసంతో 'ఫైళ్లు' అన్నాను క్లుప్తంగా.



## బ్యాడ్ టైమ్

తనుశ్రీ దత్తాకి బాలీవుడ్‌లో ప్రస్తుతం బ్యాడ్ టైమ్ నడుస్తున్నట్టుగా వుంది. ఆమధ్య ఓ నిర్మాతతో గొడవపడి లేనిపోని నిందలూ పడింది. మరో పర్వీన్ బాబీ అనే పుకార్లూ కూడా వచ్చాయి. నిన్న నానాపటేకర్‌తో గొడవపడి ఓ సినిమాని పోగొట్టుకుంది. తాజాగా డబ్ల్యూడబ్ల్యూ రెజ్లర్ గ్రేట్ కాలీతో నటించే చాన్సుని కూడా పోగొట్టుకుందిట. పాపం తనుశ్రీకి మంచి రోజులెప్పుడో కదా!




"పాపం చాలా చికాకయిన జబ్బే. పైగా పైల్సు వ్యాధితో ఐదు ఫ్లోర్లు ఎక్కి వచ్చారు" అన్నాడు పార్థసారధి సానుభూతిగా.

నేను ఆయనతో ఎక్కువగా మాట్లాడదలచుకోలేదు.

అందుకే "అయ్యా! ఈ ఫైళ్లు ముఖర్జీకి అందజేయండి" అన్నాను.

"ఆయన ఎవరితోనూ కలవడు. ఒక్కడే ఇంట్లో కూర్చుంటాడు"

"ఆయనో అంతర్ముఖుడు" అన్నాను.

"ఔను. అంత మూర్ఖుడే" అన్నాడు సీరియస్‌గా.

ఇంగ్లీషు మాట్లాడినా ఈయనతో ఇబ్బందిగానే వుంది అని తెలుగులో మాట్లాడితే అదీ తంటాలాగే ఉంది అనుకుంటూ గబగబా వెనకకు తిరిగాను ఆ ఫైళ్ల సంచీ ఆయనకు అందిస్తూ.

"సార్! రాక రాక మా ఇంటికి వచ్చారు. కాఫీ తాగి వెళుదురుగానీ" అంటూ నన్ను ఇంట్లోకి ఆహ్వానించడంతో ఆయన ఇంట్లోకి కదిలాను. పార్థసారధి వంట గదిలోకి వెళ్లి వాళ్లావిడకు కాఫీ గురించి సూచనలిచ్చి వచ్చేసరికి నేను వారి డ్రాయింగ్ రూమ్‌లో సుఖాసీనుణ్ణయ్యాను.

పార్థసారధి నా ఎదురుగా కూర్చుంటూ "ఈమధ్య చెన్నైకు ఏదో ట్రెయినింగ్‌కు వెళ్లారుట. ఎలా వుంది?" అన్నాడు.

"వారి హాస్పిటాలిటీ బావుంది" అన్నాను.

"ఏంటీ చెన్నై వెళ్లి ఆస్పత్రి పాలయ్యారా? పాపం పైల్సు సమస్య అనుకుంటా" అన్నాడు పార్థసారధి తన సానుభూతి కొనసాగిస్తూ.

నేను ఆయనకు హాస్పిటాలిటీకి, హాస్పిటల్‌కు తేడా వివరించదలచుకోలేదు. నీరసంగా నవ్వి ఊరుకున్నాను.

"ఇప్పుడు మీ జాబ్ ఎలా వుంది. డిపార్ట్‌మెంట్ మారారు కదా"

"ఔనండీ. ఇప్పుడు స్టేషనరీ జాబ్ సుఖంగా ఉంది. ఇదివరకు ఆడిటింగ్ కదా. బాగా తిరగాల్సి వచ్చేది" అన్నాను.

"ఔను. స్టేషనరీ జాబ్ సుఖమే కదా. చక్కగా పిల్లలకు కావాల్సిన పెన్సిళ్లు, పెన్నులు, నోట్‌బుక్‌లు తెచ్చుకోవచ్చు. నాకు అలాంటి డిపార్ట్‌మెంట్ ఇష్టం. మా పిల్లలు పెన్ను, పెన్సిల్ పారేసుకొస్తారు" అన్నాడు.

నాకు అతడి మాటలకు నవ్వొచ్చి "అయ్యో! మీరనుకున్న స్టేషనరీ కాదు, ఇప్పుడు స్థిరమైన ఉద్యోగం, అదే స్టేషనరీ అర్థం. అయినా మీ మాటలతో నాకొక జోక్ గుర్తుకు వస్తోంది. వెనకటికి ఒక పెద్దమనిషి తన కొడుకు స్కూల్‌లో వేరే అబ్బాయి పెన్సిళ్లు, పెన్నులు ఎత్తుకు రావడం చూసి ఎందుకు బాబూ... దొంగతనం తప్పుకదూ. నన్నడిగితే ఆఫీసు నుంచి తెచ్చేవాడిని కదా" అన్నాడట అన్నాను నవ్వు కొనసాగిస్తూ.

ఆ మాటలకు పార్థసారధి "ఔను. ఆయన చెప్పింది కరెక్టే. నేనూ నా కొడుక్కి ఆ రకంగానే బుద్ధి చెబుతాను" అన్నాడు సీరియస్‌గా.

ఇంతలో ఆయన శ్రీమతి కాఫీ కప్పులతో వచ్చింది. కాఫీ వేడిగా ఉన్నా గబగబా తాగేసి వేగంగా అక్కడనుంచి కదిలాను.

★★★

తరువాతి రోజు ఉదోయం ఆఫీసు మెట్లు ఎక్కుతుంటే ఏవో కేకలు వినిపించాయి. మా డిపార్ట్‌మెంట్ సహచరుడు సదాశివం ఎదురుపడి "పార్థసారధికి, ముఖర్జీగారికి పెద్ద గొడవ అయింది. ముఖర్జీ, పార్థసారధిని బాగా తిట్టాడు, కొట్టినంత పని చేసాడు" అన్నాడు. నేను కంగారుగా మూడేసి మెట్లు ఒక్కేసారి ఎక్కుతూ ఐదు నిముషాల్లో ఆఫీసులోకి ప్రవేశించాను. ముఖర్జీ తన సీటులో కూర్చుని సీరియస్‌గా పని చేసుకుంటున్నాడు. పార్థసారధిని బాగా తిట్టి అప్పుడే తన సీటులో కూర్చున్నాడని నాకర్థమయింది.

"సారీ... మీకు, పార్థసారధికి మధ్య ఈ వైరుధ్యానికి కారణం నేనే. ఏమయ్యింది?" అన్నాను ఇంగ్లీషులో.

"నాకు టీబీ, ఎసిడిటీ, ఇంకా ఎయిడ్స్ అనే జబ్బులున్నట్లుగా ప్రచారం చేస్తున్నాడు ఆఫీసులో" అన్నాడు బాధగా.

'మైగాడ్! ఏదో కామెడీ ఆఫ్ ఎర్రర్ అయి వుంటుంది. ఎంతయినా అపార్ధసారధి కదా. ఇంకా నయం. నాకు ఫైల్సు వ్యాధి మాత్రం తగిలించాడు' అనుకుని మనసులో సంతోషపడుతూ "అసలు నిన్న మీ ఇంటికి పార్ధసారధి ఫైల్సు తీసుకొచ్చినప్పుడు ఆయన మీతో ఏం మాట్లాడాడో వివరంగా చెప్పండి" అన్నాను.

ముఖర్జీ వచ్చీరానీ తెలుగులో మధ్యమధ్య ఇంగ్లీషులో మొత్తం విషయం, జరిగిన సంభాషణ వివరించేసరికి నాకు జరిగిన విషయం అర్ధమయింది. నిన్న రాత్రి ముఖర్జీ ఇంట్లో పార్ధసారధి ప్రవేశించినప్పటినుంచీ జరిగిన విషయం, సంభాషణ ఇలా వుంది.

"ఏమిటీ మీరు ఇంట్లోంచి అసలు బైటకు రారు" అన్నాడు పార్ధసారధి.

"టీబీ వుందిగా. అందుకే ఇంట్లో ఉండిపోతాను" అన్నాడు.

టీవీ చూస్తూ ఇంట్లో ఉండిపోతాను అనేది అతడి మాటల పరమార్ధం. బెంగాలీవారు 'వ'ని 'బ'గా పలుకుతారని తెలీని పార్ధసారధి ముఖర్జీకి టీబీ ఉందని అపార్ధం చేసుకున్నాడు. క్షణంలో ఫైళ్ళను ముఖర్జీకి అందజేసాడు. వేగంగా ఆ ఇంట్లోంచి బైటపడి ముఖర్జీ కిటికీ దగ్గర నిలబడ్డాడు. దీనికి కారణం ముఖర్జీకి వచ్చిన టీబీ తనకు అంటుకుంటుందని.

ఇంతలో ముఖర్జీ ఇంటికి ఎవరో ఫోన్ చేసుకోవడానికి వచ్చారు. ఆ వ్యక్తితో ముఖర్జీ మెల్లగా 'మాకు ఎస్‌టిడి ఉంది. ఎవరికీ చెప్పకండి' అన్నాడు. ఆ మాటలు కిటికీ పక్కనుంచి విన్న పార్ధసారధి ఎస్‌టిడి అంటే 'సెక్సువల్లీ ట్రాన్స్‌మిటెడ్ డిసీజస్' అనే అర్ధం చేసుకున్నాడు.

"అయ్యో ఎస్‌టిడి ఉందా?" అంటూ సానుభూతి ప్రకటించి అంతటితో ఆగకుండా ఈ రోజు ఉదయం ఆఫీసుకు రాగానే కనబడినవారందరికీ 'ముఖర్జీకి టీబీ, ఎస్‌టిడి జబ్బులున్నాయి. వాటిద్వారా ఎయిడ్స్ వచ్చేస్తుందేమో' అంటూ ప్రచారం మొదలుపెట్టడంతో ముఖర్జీకి వళ్లు మండి గట్టిగా తిట్టడంతోపాటు కొట్టినంత పని చేసాడట. అదీ జరిగిన విషయం.

నేను వెంటనే ముఖర్జీకి సారీ చెప్పాను. అతడికి మనస్తాపం పార్ధసారధి ద్వారా కలిగినా దానికి మూలవిరాట్టును నేనే కనుక.

అయితే ఈ గలాభా సృష్టించిన పార్ధసారధికి అసలు విషయం తెలియజెబితేగానీ నాకు నిద్ర పట్టదు. గబగబా క్రింది ఫ్లోర్‌లో ఉన్న పార్ధసారధి సీటువైపు నడిచాను. పార్ధసారధి తలొంచుకుని ఏదో ఫైల్స్ చూస్తున్నా ముఖం మాత్రం బాగా వాడిపోయి ఉంది. నన్ను చూసి "రండి సార్ రండి. కూర్చోండి. ఎవరితో మాట్లాడినా తంటాగానే వుంది. అందరూ నన్ను అపార్ధం చేసుకుంటున్నారు. ఏం చేయమంటారు?" అన్నాడు.

"మీకు తెలుగు భాషతోపాటు ఇంగ్లీషు భాషను బాగా నేర్చుకోవాలి. అది వీలుకాకపోతే మీకు మౌనభాషే శరణ్యం" అన్నాను.

"అంటే?" అర్ధంకాక అడిగాడు.

"తక్కువగా మాట్లాడండి. ఎక్కువగా వినండి. సాధ్యమైనంతవరకూ మౌనంగా ఉండండి. మీ జీవితం ప్రశాంతంగా సాగుతుంది" అన్నాను.

"అయితే ప్రస్తుతం నన్నేం చేయమంటారు?" అన్నాడు.

"వెంటనే వెళ్లి ముఖర్జీగారికి సారీ చెప్పండి. జరిగిన విషయానికి ఏమీ అనుకోవద్దని అనండి. మీమాటలు ఆయనను గాయపరిచాయి" అన్నాను.

వెంటనే మంత్రముగ్ధుడిలా పార్ధసారధి, ముఖర్జీ సీటువైపు కదిలాడు. నాకు ఇంతలో "మేనేజర్‌గారు పిలుస్తున్నారు" అంటూ పిలుపు వచ్చింది. నేను గబగబా మేనేజర్‌గారి కేబిన్‌లోకి నడిచాను. నాకు మేనేజర్‌గారికి సంభాషణ జరుగుతున్న సమయంలో పార్ధసారధి కేబిన్ తలుపు తోసుకుంటూ "ఎక్స్‌క్యూజ్‌మి సర్" అన్నాడు మేనేజర్‌గారి అనుమతి కోరుతూ.

"రండి ఫర్వాలేదు" అన్నారు మేనేజర్‌గారు.

"సారీ సార్. ముఖర్జీగారిని బాధపెట్టాను. ఆయన్ని క్షమించమని అపాలజీ చెప్పాను. ఆయనేమన్నారంటే..." అంటూ ఆగాడు పార్ధసారధి.

"ఏమన్నారు?" అన్నాను ఆసక్తిగా.

"గోటు హెల్ అన్నారండీ" అన్నాడు పార్ధసారధి తలొంచుకుని.

పార్ధసారధి మాటలకు మేనేజర్‌గారు వెంటనే "ఆయన గోటు హెల్ అంటే మా దగ్గరకెందుకొచ్చారు?" అన్నారు అతనివైపు సూటిగా చూస్తూ.

వెంటనే పార్ధసారధి "ఔనండీ. గోటు హెల్ అంటే మీ దగ్గరకు రావడం పొరపాటే. మా ఇంటికి కదా వెళ్లాల్సింది" అనుకుంటూ గబగబా అక్కడ్నుంచి కదిలాడు. పార్ధసారధి అన్న మాటలకు నాకు నవ్వాలో ఏడవాలో అర్ధం కాలేదు. మా మేనేజర్‌గారి వంక చూసాను. ఆయన నవ్వుతున్నారు.

నేనూ నవ్వేసాను "బాస్ ఈజ్ ఆల్వేస్ రైట్ కదా" అని.

★



## ప్రమాదకరమైన కీబోర్డులు

ఇటీవల ఒక రీసెర్చిలో టాయ్‌లెట్ల సీట్లకన్నా కంప్యూటర్ కీబోర్డులు బ్యాక్టీరియా క్రిములతో ఐదురెట్లు అపరిశుభ్రంగా ఉంటున్నాయని తేలిందిట. టాయ్‌లెట్ సీట్లని తరచూ నీళ్లతో పరిశుభ్రం చేస్తారుగానీ కంప్యూటర్ కీబోర్డులమీద ఎంత మురికి పేరుకుంటున్నా నిత్యం శుభ్రం చేయకపోవడమే ఈ అపరిశుభ్రతకి దారి తీస్తోంది.

-తటవర్తి

